5

త్యాగాల పండుగ బక్రీద్



- నేడు జరుపుకోనున్న ముస్లింలు
- ముస్తాబైన మసీదులు, ఈద్గాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలు



ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ ఒకటి. ధనిక, పేద తారతమ్యం లేకుండా ముస్లింలందరూ ఈ పండుగను జరుపుకుంటారు. ఇస్లాం మతంలో రంజాన్ తరువాత అంత ప్రాముఖ్యత ఉన్న పండుగ ఈదుల్ జుహా (బక్రీద్). దీనినే త్యాగాల పండుగ అనికూడా పిలుచుకుంటారు. ఈదుల్ ఫితర్ తరువాత రెండు నెలలకు ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 12వ నెల (జుల్ హుజ్జా) 10వ రోజున బక్రీద్ పండుగను జరుపుకుంటారు. దైవాజ్ఞకు లోబడి ఆ అల్లాహ్‌కు విశ్వాసంగా ప్రతీ ముస్లిం పరోప కార బుద్ధితో, శాంతియుత జీవనం గడుపుతూ ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలనే సందేశాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. సోమవారం బక్రీద్‌ను నిర్వహించుకునేందుకు ముస్లింలు సంసిద్ధమయ్యారు. ప్రార్థనలు చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఈద్గాలు, మసీదులను ముస్తాబు చేశారు.

- మహబూబాబాద్ (ఆంధ్రజ్యోతి)/జఫర్‌గఢ్



ఆధ్యాత్మికం.. ఆహ్లాదం.. వినోదం..

- పర్యాటకంగా మేడారం అభివృద్ధికి ప్రణాళిక
- జాతరప్పుడే అందుబాటులో గిరిజన మ్యూజియం, ఓపెన్ థియేటర్, ట్రైబల్ విలేజ్ సెట్టింగ్
- స్మృతివనం ఏర్పాటుతో పెరగనున్న సందర్శకులు
- జాతీయ పండుగ హోదా, నిధులకోసం మంత్రి సీతక్క ప్రయత్నాలు

5

ప్రకృతి దేవతలు సమ్మక్క, సారలమ్మలు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం అభయారణ్యంలో కొలువైన తల్లుల దర్శనం భక్తులకు అనిర్వచనీయ అనుభూతి. రెండేళ్లకో సారి మహాజాతర, ఏడాదికోసారి మినీ జాతర జరుగుతుండగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. కొన్నేళ్లుగా సాధారణ రోజుల్లో కూడా తల్లులను దర్శించుకునే వారి సంఖ్య పెరుగుతోంది. మేడారం పరిసరాలు, అటవీ ప్రాంతంలో విడిదిచేసి ఆహ్లాదంగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో వనదేవతల సన్నిధిని ఆధ్యాత్మికంగాను, పర్యాటకంగానూ అభివృ ద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జాతీయ పండుగ హోదాను సాధించడంతోపాటు మేడారం ఖ్యాతిని నలుచెరుగులా చాటిచెప్పేలా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా 25 ఎకరాలలో సమ్మక్క సారలమ్మలతోపాటు వనదేవతలకు సంబంధించిన విశేషాలతో స్మృతివనం నిర్మించనుంది.

- ములుగు

అంతర్ రాష్ట్ర కార్ల దొంగల ముఠా అరెస్టు

రూ.70లక్షల విలువైన ఐదు కార్లు స్వాధీనం : డీసీపీ



స్వాధీన పర్చుకున్న కార్లను పరిశీలిస్తున్న డీసీపీ బారి

మట్టెవాడ, జూన్16: ఫైనాన్షియర్ ముసుగులో మోసపూరితంగా కార్లు, టిప్పర్లు, జేసీబీ వంటి భారీ వాహనాలను కొనుగోలు పేరుతో ఇతరులకు, స్ర్కాప్, నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా, కాంబోడియా లాంటి దేశాలకు విక్రయిస్తున్న రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన దశరథ్ ముఠాను అరెస్టు చేసినట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపారు. ఆదివారం వరంగల్ మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తురకలకుంట గ్రామానికి చెందిన వరికుప్పల దశరథ్, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వసంతనగర్ చిన్నదుర్గం సందాన్, రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం జగద్గిరిగుట్టకు చెందిన కొశెట్టి రాకేశ్, హైదరాబాద్ సంతోష్‌నగర్ ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జాబీర్‌లు ఈ దందాకు తెరలేపారన్నారు. వీరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆర్థిక ఇబ్బందులతో భారీ వాహనాలు అమ్మకానికి పెటుకున్న యజమానుల నుంచి వాహనాలు కొనుగోలు చేసి, వాటికి సంబంధించిన ఫైనాన్స్ ఈఎంఐలు తామే కడతామని నమ్మించి, మోసపూరితంగా వాహనాలు తీసుకొనేవారన్నారు. వాటిని ఇతరులకు విక్రయించడమో స్ర్కాప్ కింద అమ్మేవారన్నారు. అలాగే ముంబాయిలోని కొన్ని బృందాల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేవారని డీసీపీ వెల్లడించారు. ముఠా సభ్యులు గతంలో హైదరాబాద్‌లోని పోలీసులకు పట్టుబడి సుమారు 16 నెలలు జైలుకు వెళ్లారని, జైలు నుంచి విడుదలై వారి పద్ధతి మార్చుకోకుండా యథావిధిగా నేరాలకు పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. 2023లో తెలంగాణలోని వరంగల్‌లోని మట్టెవాడ, మోకిలా,మహబూబ్‌నగర్‌లోని జడ్చర్ల, నాగర్ కర్నూల్‌లోని కల్వకుర్తి, రాచకొండలోని కీసరపోలీస్ స్టేషన్లలో సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకొని స్ర్కాప్‌కు, నెదర్లాండ్, సౌతాఆఫ్రికా, కాంబోడియా లాంటి దేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వరంగల్ హనుమాన్‌జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారని, దీంతో హైదరాబాద్ నుంచి వాహనాలను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. నిందితులు వరికుప్పల దశరథం,

మిగతా 6వ పేజీలో..

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

సత్య శారదాదేవికి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

వరంగల్ కలెక్టరేట్, జూన్ 16: జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ సత్య శారదాదేవి ఆదివారం పి.ప్రావీణ్య నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా అగ్రికల్చర్, కో ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న సత్య శారదాదేవి కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ముందుగా ఆమె భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీపీఆర్‌ఓ అయూబ్ అలీ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అధికారులతో శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. త్వరలో శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తానని, అధికారులు సమన్వయంతో అభివృద్ధిలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి, ఎల్‌డీఎం హవేలి రాజు, కలెక్టరేట్ ఏవోలు శ్రీకాంత్, అబిద్ అలీ, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, ఫణికుమార్, విజయ్, రవిచంద్రరెడ్డి, పర్యవేక్షకులు మంజుల, చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా, కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్య శారదాదేవిని జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





బాధ్యతలు స్వీకరిస్తున్న శారదాదేవి, భద్రకాళి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

భద్రకాళి అమ్మవారిని పూజలు

వరంగల్ కల్చరల్: కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్య శారదాదేవి ఆదివారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన కలెక్టర్‌కు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధానార్చకులు భద్రకాళిశేషు పూర్ణకుంభ స్వాగతం పలికారు. పూజ అనంతరం కలెక్టర్‌కు ప్రధానార్చకు లు భద్రకాళి శేషు, ముఖ్య అర్చకులు వెంకటనాగ రాజు, వేదపండితులు ప్రదీప్‌కుమార్ శర్మ, రమేష్ శర్మలు మహదాశీర్వచనం జరిపి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

కోటను సందర్శించిన కలెక్టర్

కరీమాబాద్: కలెక్టర్‌గా సత్య శారదాదేవి ఆదివారం సాయంత్రం ఖిలావరంగల్ కోటను సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి కోటను సంద ర్శిస్తూ కాకతీయుల కాలం నాటి శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. కాకతీయుల శిల్పకళ అద్భుతమన్నారు. పర్యాటకశాఖ గైడ్ రవియాదవ్ కలెక్టర్ సత్య శారదాదేవి ఆమె కుటుంబ సభ్యులకు కాకతీయుల శిల్పకళ, చరిత్ర, విశేషాలను వివరించారు.

హనుమకొండ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్య



హనుమకొండ కలెక్టరేట్, జూన్16: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ప్రావీణ్య ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి కలెక్టర్ సిక్తా పట్నాయక్ నారాయణపేట కలెక్టర్‌గా బదిలీపై వెళ్లగా, ఆమె స్థానంలో ప్రావీణ్య కలెక్టర్‌గా నియామకమయ్యారు. హనుమకొండ సుబేదారిలోని కలెక్టరేట్ సముదాయ భవనానికి చేరుకున్న నూతన కలెక్టర్ ప్రావీణ్యకు జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా(లోకల్ బాడీస్), వెంకట్ రెడ్డి(రెవెన్యూ), డీఆర్‌వో వైవీ గణేష్‌లు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రావీణ్య కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో రిజిస్టర్‌పై సంతకం చేసి విధుల్లో చేరారు.

సజావుగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష

కేంద్రాలను తనిఖీ చేసిన అబ్జర్వర్ హరిహర్ రథ్

హనుమకొండ కలెక్టరేట్, జూన్ 16: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ జిల్లాలో జరిగిన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా సాగినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన వసతులపై సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ పరీక్షకు 4,730 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఉదయం నిర్వహించిన పరీక్షకు 2,637 (55.75శాతం) మంది అభ్యర్థులు హాజరు కాగా, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 2,614 (55.26శాతం) మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.

తనిఖీ చేసిన అబ్జర్వర్

యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను యూపీఎస్సీ అబ్జర్వర్ హరిహర్ రథ్, టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల, సీడీసీ డీమ్డ్ యూనివర్సిటీ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పింగిళి ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల, న్యూసైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల, మాస్టర్జీ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ నేషనల్ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.



అభ్యర్థుల హాల్ టికెట్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

నేడు విద్యుత్ ప్రజావాణి

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జూన్ 16: వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16సర్కిళ్లలో నేడు 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి అన్నారు. ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు 16 సర్కిళ్ల పరిధిలోని డివిజనల్ ఆఫీస్, సబ్‌డివిజనల్ ఆఫీస్, ఈఆర్వో, సెక్షన్ ఆఫీసలలో, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సర్కిల్ ఆఫీస్‌లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ ప్రజావాణిని పటిష్టపరచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోబడుతాయన్నారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఆదివారం ఉష్ణోగ్రత

గరిష్ఠం :	కనిష్ఠం :
37.0°C	26.0°C





వాన కోసం ఎదురుచూపు

జిల్లాలో కానరాని వర్షం

తొలకరి జల్లులతో సాగుకు శ్రీకారం

ఆపై మొఖం చాటేసిన వరుణుడు

పలుచోట్ల మొలకెత్తని విత్తనాలు

నర్సంపేట, జూన్ 16: కోటి ఆశలతో వానాకాలం సాగుకు ఉత్సాహంగా రైతులు ముందుకు సాగగా, వరుణుడు ముఖం చాటేయడంతో ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ఆరంభంలో తొలకరి వర్షాలు కురియడంతో మును ముందు బాగా కురుస్తాయని ఆశలతో సాగుపనులకు శ్రీకారం చుట్టారు. జూన్ ఆరంభంలో ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రెండు, మూడుసార్లు కురియడంతో పులకరించిన రైతులు విత్తనాల షాపులకు ఉరుకులు, పరుగులు పెట్టారు. దుక్కులు దున్ని పత్తి, మొక్కజొన్న తదితర విత్తనాలు నాటారు. పలుచోట్ల విత్తనాలు మొలకెత్తగా, మరికొన్న చోట్ల ఎండతీవ్రతకు మొలకెత్తలేదు. దీంతో రైతులు దిగులు చెందుతున్నారు. మృగశిర కార్తె ప్రవేశించినా వాన జాడ కనిపించడం లేదు. రబీ సీజన్ అనంతరం చెరువుల్లో నీటి మట్టం ఘననీయంగా తగ్గిపోయి చెరువులన్నీ కళతప్పి కనిపిస్తున్నాయి. వట్టిపోయిన చెరువులను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు చేరితేనే వరి పండే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే చెరువులు, కుంటల కింద వరినారు మళ్ళు పోసుకోవాల్సి ఉంది. ఇప్పటివరకు సరైన పదును వాన పడకపోవడం చెరువుల్లోకి నీరు చేరుకోక పోవడంతో సాగు ఊపందు కోవడం లేదు.

చెరువులు నిండితేనే వరి సాగు

ఈ ఏడాది వర్షాభావంతో జిల్లాలోని అనేక చెరువులు కుంటల్లోకి చుక్కనీరు చేరుకోలేదు. వేసవి సీజన్ అనంతరం చెరువుల్లో నీటి మట్టం అడుగంటి పోయాయి. వర్షాలు సంవృద్ధిగా కురిసి చెరువులు, కుంటల్లోకి నీరు చేరుకుంటేనే వానాకాలం పంటలు సాగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. నర్సంపేట నియోజకవర్గంలో సుమారు వంద చెరువులు, కుంటలు ఉన్నాయి. జిల్లాలోనే మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన పాకాల చెరువుతోపాటు నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువు, నల్లబెల్లిలోని రంగాయ చెరువు, దుగ్గొండిలోని పెద్ద చెరువు, నెక్కొండలోని పెద్ద చెరువు, చెన్నారావుపేటలోని కోపాకుల చెరువుతో పాటు చిన్నచిన్న చెరువులు, కుంటలు నిండితేనే వరి సాగుపనులు ముందుకు సాగే పరిస్థితులు నెలకొన్నాయి. వరుణుడి కరుణ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.



అడుగంటిన చెన్నారావుపేట మండలం కోపాకుల చెరువు



నెక్కొండ మండలం గుండ్రపల్లిలో నీరు అడుగంటిన చెరువు

మండలాల వారీగా సాగు వివరాలు

పత్తి

చెన్నారావుపేట	10,413.
దుగ్గొండి	13,358
ఖానాపురం	3,324
నల్లబెల్లి	10,847
నర్సంపేట	7,735
గీసుగొండ	14,820
ఖిలావరంగల్	3731
పర్వతగిరి	8506
రాయపర్తి	13,613
సంగెం	15,079
వరంగల్	1468
వర్ధన్నపేట	8038


వరి

మండలం	ఎకరాలు
చెన్నారావుపేట	8,423
దుగ్గొండి	4,838,
ఖానాపురం	17,357
నల్లబెల్లి	10,239
నెక్కొండ	12,135
నర్సంపేట	10,848
గీసుగొండలో	4096
ఖిలావరంగల్	2470
పర్వతగిరి	15,420
రాయపర్తి	23,146
సంగెం	8,811
వరంగల్	412
వర్ధన్నపేట	16,704

మొక్కజొన్న

చెన్నారావుపేట	541
దుగ్గొండి	342
ఖానాపురం	357
నల్లబెల్లిలో	316
నర్సంపేట	473
నెక్కొండ	467
గీసుగొండ	890
ఖిలావరంగల్	192
పర్వతగిరి	12
రాయపర్తి	126
సంగెం	739
వరంగల్	95
వర్ధన్నపేట	131





దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00pm
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

పీడీఎస్ రైస్ పట్టివేత

రూ.4లక్షల 42వేల సరుకు స్వాధీనం



పోలీసులు పట్టుకున్న బియ్యం

వరంగల్ క్రైం, జూన్ 16: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం రూ.4లక్షల 42వేల విలువ కలిగిన 17 టన్నుల పీడీఎస్ రైస్‌ను పట్టుకున్నారు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎం.జంపయ్య, ఎం.రాజశేఖర్ ఇద్దరు పరిసర గ్రామాల్లో పీడీఎస్ రైస్ సేకరించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వీరిద్దరు సేకరించిన బియ్యం గ్రామ పరిసర ప్రాంతంలో ఒక ఇంట్లో పెట్టారని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రైస్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం చిల్పూర్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ దయాకర్ ధ్రువీకరించారు.

ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 16: హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో రాయితీ కోసం నిర్వహిస్తున్న స్కాలర్‌షిప్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సంస్థ డైరెక్టర్ రాముయాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 విద్యా సంవత్సరానికి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా కోర్సుల ఫీజుల్లో రాయితీని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని, 23న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9030610033, 9849167839 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


కాజీపేట, జూన్ 16: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మసాగర్‌కు చెందిన రొండి శివకుమార్ (21) ఈ నెల 3న రాత్రి కాజీపేట డీజిల్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయాలపాలైన శివకుమార్‌ను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి అక్క రాజకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మృతుడు కూలీపని చేసుకుంటూ జీవిస్తుంటాడు. వివాహం కాలేదు. ఇతడికి ఒక సోదరి ఉంది.

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
CHANDU ENTERTAINMENTS 9912499933

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SRI VIJAYA FILMS

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



OCEAN FILM ENTERTAINMENT/THROUGH-V.R.KOLLI-9849761038/9966973749

SUPER HIT నేడే చూడండి



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am
సినీపోలిస్ 4.40pm
ఐనాక్స్ 10.15am
ఐనాక్స్ సత్య - కూడిగూడ 1.45pm
ఐనాక్స్ 4.15pm
10.45am
PVR ఎస్2 70ఎంఎం ఎ/సి - వరంగల్

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.15
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- విదేశాలకు భారీ వాహనాల ఎగుమతి
- అదుపులోకి తీసుకున్న వరంగల్ పోలీసులు
- 70 లక్షల విలువైన ఐదు కార్లు స్వాధీనం

మట్టెవాడ, జూన్ 16: ఫైనాన్షియర్ల ముసుగులో కార్లు, టిప్పర్లు, జేసీబీ వంటి భారీ వాహనాలను మోసపూరితంగా కొనుగోలు చేసి నెదర్లాండ్, దక్షిణాఫ్రికా, కాంబోడియా వంటి దేశాలకు విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపారు. ఆదివారం వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తురకలకుంట గ్రామానికి చెందిన వరికుప్పల దశరథ్, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వసంతనగర్ చిన్నదుర్గం సందాన్, రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం జగద్గిరిగుట్టకు చెందిన కొశెట్టి రాకేశ్, హైదరాబాద్ సంతోష్‌నగర్ ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జాబీర్‌లు ఈ దందాకు తెరలేపారన్నారు. వీరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో... ఆర్థిక ఇబ్బందుల కారణంగా భారీ వాహనాలు అమ్మకానికి పెట్టుకున్న కొంతమంది యజమానుల నుంచి వాహనాలు కొనుగోలు చేసేవారని చెప్పారు. వాటికి సంబంధించిన ఈఎంఐలు తామే కడతామని నమ్మించేవారన్నారు. అలా కొన్న వాహనాలను ఇతరులకు విక్రయించడమో లేక స్క్రాప్ కింద అమ్మడమో చేసేవారని వివరించారు. అలాగే ముంబాయిలోని కొన్ని బృందాల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేవారని డీసీపీ వెల్లడించారు. ముఠా సభ్యులు గతంలో హైదరాబాద్ పోలీసులకు పట్టుబడి సుమారు 16 నెలలు జైలుకు వెళ్లారని, విడుదలయ్యాక కూడా అదే తరహాలో నేరాలకు పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. 2023లో వరంగల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకొని నెదర్లాండ్, సౌతాఆఫ్రికా, కాంబోడియా లాంటి దేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వరంగల్ హనుమాన్‌జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని, 5 కార్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

'నాలా' ఎలా?



(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలి. ధరణి రాక ముందు ఆర్డీవో స్థాయిలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేస్తూ నాలా చార్జీలు వసూలు చేసే వారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో భూముల విలువ ఆధారంగా 5శాతం, జీహెచ్ఎంసీ పరిధిలో 9శాతం చొప్పున తీసుకునేవారు. కానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాత ధరణిని తీసుకొచ్చిన అప్పటి ప్రభుత్వం.. నాలా చార్జీలు చెల్లించేందుకు తొలుత ఆప్షన్ ఇవ్వలేదు. ఆ తర్వాత ఇచ్చినా.. ధరణిలో నమోదై ఉండి, ఎకరాలు, గుంటల చొప్పున నమోదై ఉన్న భూములకు మాత్రమే అవకాశం కల్పించింది. అనధికార లేఅవుటల్లో గజాల చొప్పున ఓపెన్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అలాంటి ఆప్షన్ లేకుండా పోయింది. ఉదాహరణకు ఒక ఊరి శివారులో వ్యవసాయ భూమి ఉంటే.. ధరణిలో అది ఫలానా సర్వే నంబర్‌లో ఉందని పేర్కొంటూ దాని విస్తీర్ణం ఎకరాలు, గుంటల్లో ఉంటుంది. ప్రస్తుతం ఇలాంటి భూమిని మాత్రమే వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ చేసుకునే వీలుంది. గతంలోనే లేఅవుట్‌గా మార్చి, సదరు భూమిని గజాల చొప్పున వేర్వేరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఉంటే.. ధరణిలో అది హౌసింగ్ సైట్ అనే పేరుతో చూపిస్తోంది. ఇలాంటి భూమికి నాలా చార్జీలు చెల్లించే అవకాశం లేకుండా పోయింది. దీంతో దశాబ్దాల క్రితం భూములు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆప్షన్ లేక సతమతం..

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితమే పెద్దఎత్తున అనధికార లేఅవుట్లు వెలిశాయి. వాటిలో ఓపెన్ ప్లాట్లను వేలాది మంది కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులకు వెళ్లిన సందర్భంలో భూమి విలువలో ఎల్ఆర్ఎస్ చార్జీల కింద 30శాతం, నాలా చార్జీల కింద మరికొంత వసూలు చేసే వారు. దీనికితోడు జీహెచ్ఎంసీ పరిధిలోనైతే చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్(సీఎల్‌యూ) పేరిట చార్జీలు తీసుకునేవారు. అయితే, తెలంగాణ ఏర్పాటు తర్వాత హెచ్ఎండీఏలో భవన నిర్మాణ అనుమతుల కోసం వెళ్లినప్పుడు కేవలం ఎల్ఆర్ఎస్ చార్జీలు మాత్రమే తీసుకుంటున్నారు. సదరు స్థలానికి నాలా చార్జీలు చెల్లించకపోతే.. ఆ ఫీజు చెల్లించి పత్రాన్ని తీసుకురావాలని సూచిస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత గుంటలు, ఎకరాల్లో ఉన్న భూముల కన్వర్షన్‌కు మాత్రమే ఆప్షన్ ఇచ్చిన ప్రభుత్వం... గజాల్లో ఉన్న స్థలాలకు సంబంధించిన ఆప్షన్ ఇవ్వకపోవడంతో చిన్న, మధ్య తరహా డెవలపర్లు, బిల్డర్లు తీవ్రంగా సతమతమవుతున్నారు. ఈ విషయమై గత ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు అనేక మార్లు సంప్రదించినా.. ఫలితం దక్కలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి.. గజాల్లో ఉన్న స్థలాలకూ నాలా చార్జీలు తీసుకొని, భవన నిర్మాణ అనుమతులు ఇప్పించాలని వారు కోరుతున్నారు. దీన్ని అమలు చేస్తే ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం వస్తుందని పేర్కొంటున్నారు.

సమస్యను పరిష్కరించాలి

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని అనధికార లేఅవుట్లలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లుగా పలువురు డెవలపర్లు, బిల్డర్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనుమతులు రాకపోవడంతో ఆయా స్థలాలన్నీ నిరుపయోగంగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో ధరణి తీసుకొచ్చి అదనపు చార్జీలను విధించి ఆదాయాన్ని పొందేందుకు రకరకాల మార్గాలను అప్పటి అధికారులు అన్వేషించారు. కానీ, ఆదాయం వచ్చే మార్గాలను గాలికి వదిలేసి.. ఉన్న చార్జీలను పెంచే ప్రయత్నం చేశారు. కొత్త ప్రభుత్వమైనా స్పందించి రియల్ ఎస్టేట్ రంగానికి గుదిబండగా మారిన నాలా సమస్యను పరిష్కరించాలి.

- ఎం.ప్రేమ్‌కుమార్,
వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్

ఏఎఫ్‌సీఎస్‌పై నిరాధార ఆరోపణలు: టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం(ఏఎఫ్‌సీఎస్)పై నిరాధార ఆరోపణలు తగదని టీజీఎస్ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు మేరకే ఏఎఫ్‌సీఎస్‌ను అమలు చేస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. డిజిటల్ టికెటింగ్ కోసం సాంకేతికను అందిపుచ్చుకునేందుకు కేంద్రం రూ.20.97 కోట్లను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఏఎఫ్‌సీఎస్ కోసం 2022 నవంబరు 2న టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇంటెలిజెంట్ టికెట్ యంత్రాల సరఫరా, డిజిటల్ టికెటింగ్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నిర్వహణకు కావాల్సిన సర్వర్లు, మ్యాన్‌పవర్‌పై 'చలో' మొబిలిటీకి బాధ్యతలను అప్పగించాలని కమిటీ ప్రతిపాదించినట్లు వివరించారు. బస్సుల్లో యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులతో డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్‌కార్డ్స్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్ సౌకర్యం కల్పించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుకు మహిళలకు స్మార్ట్‌కార్డ్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకు ఛలో మొబిలిటీ అనుభవం ఉపయోగపడుతుందని గుర్తించామన్నారు. దాంతో మార్చి 15న ఛలో మొబిలిటీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్‌వోఐ) ఇచ్చామని తెలిపారు. కొన్ని డిపోల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామని, అన్ని డిపోల్లో అమలుకు మూడు నెలల సమయం పడుతుందని వివరించారు. అసోం, బిహార్ రాష్ట్రాలతోపాటు.. ముంబై, ఇండోర్, జబల్‌పూర్ నగరాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతోందని, ఒక్క ముంబైలోనే ఛలో మొబిలిటీ ద్వారా 11 లక్షల స్మార్ట్‌లు జారీ అయ్యాయని పేర్కొన్నారు.

సైబర్ బాధితులకు రూ.31.29 కోట్లు రికవరీ

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.31.29 కోట్ల సొమ్మును రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీఎస్ఎల్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా తీసుకున్న చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ నుంచి జూన్ 8 వ తేదీ వరకు రెండు లోక్‌అదాలత్‌లతో కలిపి రూ.31.29 కోట్లు రికవరీ చేసినట్లు ఆయన వివరించారు. సైబర్ మోసాలకు సంబంధించి నాలుగునెలల్లోనే కోర్టులో 5,142 పిటిషన్లు నమోదు అయ్యాయని తెలిపారు. సైబర్ నేరాలపై టీజీసీఎస్‌బీ తక్షణమే స్పందిస్తూ బాధితుల సొమ్మును సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా చర్యలు తీసుకుంటున్నదని శిఖాగోయల్ చెప్పారు. సైబర్‌నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్మును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేస్తున్నప్పటికీ బాధితులకు తిరిగి అందించడంలో ఆసల్యం అవుతోందని ఆయన అన్నారు. ఇలాంటి కేసులను సీఆర్‌పీసీ సెక్షన్ 457 కింద నమోదు చేయడంతో పాటు దర్యాప్తునకు సంబంధించి స్టాండర్డ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ)లను తయారు చేసి అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలకు పంపినట్లు శిఖాగోయల్ తెలిపారు.

యువకుడి ఉసురుతీసిన.. ఆన్‌లైన్ బెట్టింగ్

- 3 రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం.. ఆస్పత్రిలో ఆదివారం మృతి



భాను(ఫైల్)

రామాయంపేట, జూన్ 16: ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణాలు తీసింది. ఈ ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన దొమ్మాట భాను(24) డిగ్రీ పూర్తి చేసి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి రూ.2 లక్షల దాకా నష్టపోయాడు. దీంతో మనస్తాపం చెంది మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబీకులు వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ తెలిపారు.

164 కిలోల గంజాయి, 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు సీజ్

- వేర్వేరు కేసుల్లో ఏడుగురి అరెస్టు



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్, ఏసీపీ శ్రీనివాసరావు

హైదరాబాద్ సిటీ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఒడిసా నుంచి హైదరాబాద్‌కు గుట్టుగా గంజాయి తరలిస్తున్న రెండు అంతర్రాష్ట్ర ముఠాలకు చెందిన ఆరుగురిని హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 164 కిలోల గంజాయి, మూడు కార్లు, ఓ బైక్, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ సీసీఎస్‌లో ఆదివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో గంజాయి దిగుమతి అవుతుందనే సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఓ ముఠాను పట్టుకుని వారి వద్ద వంద కిలోల గంజాయిని సీజ్ చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లాంకు చెందిన ధారావత్ రవి, మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన సయ్యద్ బహదూర్, ఆనంద్ రామ్‌జీ కదమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రధాన నిందితుడు ధారావత్ రవి ఇటీవల ఒడిశా వెళ్లి అక్కడ ఓ రైతు దగ్గర 100 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. దానిని 32 ప్యాకెట్లుగా మార్చి బహదూర్, ఆనంద్ రామ్‌జీ సహకారంతో కారులో హైదరాబాద్‌కి తరలించి పోలీసులకు పట్టుబడాడు. మరో కేసులో ఇదే తరహాలో ఒడిసా నుంచి నగరానికి గంజాయి తీసుకొచ్చిన హైదరాబాద్‌కు చెందిన షేక్ సర్వేజ్, అబ్దుల్ రవూఫ్, మహ్మద్ అన్వర్ అరెస్టయ్యారు. వారి నుంచి 64 కిలోల గంజాయిని చేసుకున్నారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన షేక్ పర్వేజ్ గతంలో రాజమండ్రి జైలులో శిక్ష అనుభవించాడు. ఇటీవల బయటికొచ్చిన పర్వేజ్ ఒడిసా వెళ్లి జైలులో అతనికి పరిచయమైన గంజాయి రైతు దీపక్‌ను కలిశాడు. దీపక్ నుంచి 64 కిలోల గంజాయి తీసుకుని రవూఫ్, అన్వర్‌తో కలిసి హైదరాబాద్‌కు తీసుకొచ్చి పోలీసులకు చిక్కాడు. మరో కేసులో యూపీ నుంచి హైదరాబాద్‌కు గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ పరిధిలో పార్టీలు, ఈవెంట్లలో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు 8 మత్తు పదార్థాల ప్యాకెట్లను సీజ్ చేశారు.

త్యాగాల పండుగ బక్రీద్

● నేడు జరుపుకోనున్న ముస్లింలు ● ముస్తాబైన మసీదులు ● ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలు

'ఉన్నదొక్కటే... అది.. మానవ జాతి.. పంచాల్సింది ఒక్కటే... నిరంతర ప్రేమ.. ఎవరిపై ఎవరికీ ఎలాంటి ఆధిక్యతలు లేవు.. ఒకరి ధన, మాన, ప్రాణాలు మరొకరికి నిషిద్ధం.. ఒకరి హక్కును మరొకరు దోచుకోవడం శిక్షార్హం.. పగ, ప్రతీకారం, వడ్డీ, లావాదేవీలన్నీ రద్దయ్యాయి..'

... 1500 యేళ్ల కిందట మహ్మద్ ప్రవక్త చివరి హజ్ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలివీ.. ఆయన ప్రసంగం ఆద్యంతం మానవ హక్కులకు పెద్దపీట వేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో సామాజిక ప్రగతిని ఉత్తమ జీవిత ప్రమాణాలను ఉద్బోధించారు. హజ్ వంటి ఆధ్యాత్మిక యాత్రలో సంప్రదాయాలు, ధార్మిక కట్టుబాట్ల గురించి కాకుండా మానవ హక్కుల గురించి మాట్లాడడం ప్రపంచ మానవ హక్కుల ప్రకటనగా భావించవచ్చు.



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు (ఫైల్)

మహబూబాబాద్, (ఆంధ్రజ్యోతి)/జఫర్‌గడ్, జూన్ 16: త్యాగబోధన పండుగైన బక్రీద్.. సకల మానవ లోకానికి సౌభ్రాతృత్వాన్ని, జాతి, మత, బీద, గొప్ప భేదాలను మాన్పి ప్రేమానురాగాలతో సంబంధాలను మరింత పెంపొందించేందుకు సందేశాన్ని ఇస్తుందని ప్రతీతి. ముస్లింలు ఈ పండుగ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి ఉదయం 6.30 గంటల నుంచి ఉదయం 9గంటల లోపు వివిధ ప్రాంతాల్లో అక్కడి పరిస్థితుల కనుగుణంగా నిర్ధేశిత సమయానికి సామూహిక పండుగ ప్రార్థనల ఈద్‌గాహ్ మైదానాలకు చేరుకుంటారు. అక్కడ భేదాభావం లేకుండా అందరూ సహపంక్తిలో నిలబడి ప్రార్థనలు నిర్వహింప చేసే పెద్ద ఇమామ్‌ను అనుసరిస్తూ ఖుద్బా నమాజ్‌లో పాల్గొంటారు.

ఖుర్బానీతో అల్లాహ్‌పై విశ్వాసం

ఈద్గా మైదానాల్లో ప్రార్థనలు త్వరగానే పూర్తి చేసుకున్న ముస్లింలు.. తమ గృహాలకు చేరుకుని ఖుర్బానీ ద్వారా అల్లాహ్‌పై విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ జంతు బలిదానాలు చేస్తారు. జంతు బలిదానం మాంసాన్ని మూడింట ఒక వంతు పేదలకు పంపిణీ చేయాలి. మిగిలిన రెండు భాగాల్లో ఓ భాగం తన సొంతానికి, మరో భాగం పొరుగు వారు, బంధుమిత్రులకు పంపి ణీ చేస్తారు. ఖుర్బానీ మాంసాన్ని ముస్లిమేతరులకు కూడా పంపిణీ చేయవచ్చని తద్వారా మానవులంతా ఒక్కటేనన్న భావన కలిగించినట్లవుతుందని ముస్లిం పెద్దలు చెబుతారు.

ఖుర్బానీ వెనుక పరీక్ష..

ఖుర్బానీ అంటే జంతుబలిదానం అని చెబుతారు. అన్ని ప్రేమల కన్నా దైవ ప్రేమ గొప్పదని, దీనికోసం అన్నింటినీ త్యాగం చేయాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడని ముస్లిం పెద్దలు చెబుతారు. ఆ ఆజ్ఞ తొలిసారిగా పరీక్షకు నిలిచిన సందర్భంగా ఖుర్బానీ తెరపైకి వచ్చిందని పేర్కొంటారు. దీన్ని ఉదహరించి విశ్లేషించే కథనాన్ని ఊటంకిస్తూ ఏటేటా బక్రీద్ ఈద్-ఉల్-జుహ జంతు బలిదానాలతో నిర్వహించుకుంటూ వస్తున్నారు.

ఖుర్బాని కథాకమామీషు వెనుక..

హజ్రత్ ఇబ్రహీంకు లేకలేక ఒక కొడుకు హజ్రత్ ఇస్మాయిల్ జన్మిస్తాడు. ఒక రోజు హజ్రత్ ఇబ్రహీం, తన కొడుకును జిబాహ్(వధ) చేస్తున్నట్లు కలగంటాడు. ఆ కల తనకు దైవాజ్ఞగా భావించి కల సారాంశాన్ని తన కొడుకు ఇస్మాయిల్‌కు చెబుతాడు. అదే అల్లాహ్ ఆజ్ఞ అయినప్పుడు తాను సిద్ధమేనని ఇస్మాయిల్ అంటాడు. హజ్రత్ ఇబ్రాహీం అల్లాహ్ ఆజ్ఞగా భావించి పుత్ర వాత్సల్యాన్ని జయించి కన్న కొడుకు ఇస్మాయిల్ మెడ మీద కత్తి తిప్పడానికి సిద్ధమవుతాడు. ఆ సమయంలోనే అల్లాహ్ ఇబ్రహీం లోని ప్రేమబలిని గుర్తించడంతో అక్కడ కొడుకు స్థానం లో గొర్రెపోతు ప్రత్యక్షమై జిబాహ్(బలి) అవుతుంది. ఇలా అల్లాహ్ పరీక్షలో ఇబ్రహీం నెగ్గుతారు. ఆ క్రమంలోనే ఖుర్బాని తెరపైకి వచ్చిందని ముస్లింలు విశ్వసిస్తారు.

బక్రీద్‌తోనే ఖుర్బానీ..

మనిషిలో ఈ త్యాగ భావాన్ని సజీవంగా, సచేతనంగా ఉంచడానికి యేటా బక్రీద్ పండుగ నాడు ముస్లింలు ఖుర్బానీ ఇస్తారు. అల్లాహ్ ఆదేశాల ఆంతర్యం ఇదేనని కోట్లాది మంది ముస్లిం ప్రజలు ఈ పండుగ రోజున జంతుబలిదానం చేస్తారు. త్యాగభావానికి తార్కాణమైన బక్రీద్ పండుగ మతసామరస్యానికి ఎంతో దోహదపడుతుంది. ఈ సందర్భంగా ఖుర్బానీ, ఆధ్యాత్మిక, సామాజిక, కుటుంబ బాధ్యతలు, త్యాగాన్ని బోధించే ఆధ్యాత్మిక యాత్ర(హజ్)ల ప్రాధాన్యతల గురించి ఈద్గా(సామూహిక ప్రార్థనా స్థలం)లపై ముస్లిం పెద్దలైన ఇమామ్‌లు ఉపన్యాసాలు చేస్తారు.

ఆధ్యాత్మిక యాత్ర హజ్..

త్యాగాన్ని బోధించే ఆధ్యాత్మిక యాత్రను హజ్ అంటారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని సౌదీఅరేబియా దేశంలోని మక్కాలో ఉండే కాబా గృహాన్ని దర్శించే సంకల్పంతో లక్షలాది ముస్లింలు హజ్ యాత్రను చేస్తారు. ప్రపంచం నలుమూలల నుంచి ముస్లింలు మక్కా నగరానికి తరలివెళ్తారు. దైవప్రవక్తకు పూర్తిగా విధేయులై వారు జారీ చేసిన ప్రతీ ఆదేశాన్ని ఎటువంటి సంకోచం లేకుండా శిరసా వహించేలా హజ్ శిక్షణ ఇస్తుందని ముస్లింలు విశ్వసిస్తారు. ఇస్లామియా జీవన వ్యవస్థకు మూలస్థంబాలైన నమాజ్(ప్రార్థన), రోజా(ఉపవాసం), జకాత్(దానం)లతో పాటు హజ్ కూడా తప్పనిసరి అని ముస్లింలకు దైవాదేశం. అందువల్లే జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని ముస్లింలు లక్ష్యంగా ఎంచుకుంటారు.

మౌలిక సూత్రాలు

ఇస్లాం ధర్మంలోని ఐదు మౌలిక సూత్రాలను యావత్ ప్రపంచ ముస్లింలు విధిగా పాటిస్తారు. మొదటిది సృష్టికర్త ఒక్కడేనన్న విశ్వాసం. రెండోది దైవ ప్రార్థన నమాజ్. మూడోది ఉపవాసం(రోజా), నాలుగోది జకాత్(ఆర్థిక విధానం). ఐదోది హజ్(కాబా సందర్శన యాత్ర). ఇందులో ఏ ఒక్కదాన్ని విస్మరించినా విశ్వాసం పరిపూర్ణం కాదని నమ్ముతారు. మానవుడు దైవ విశ్వాసి అనడానికి రుజువులు ఇవేనని చెబుతారు. ఆర్థిక స్థోమత కలిగిన ప్రతీ ముస్లింపై హజ్ విధిగా నిర్ణయించబడింది. స్థోమత కలిగిన వారు జీవిత కాలంలో ఒక్కసారైనా ఈ యాత్ర చేయడం తప్పనిసరి. ఈ ఆరాధన జిల్‌హజ్జ్ మాసంలో సౌదీ అరేబియాలోని పవిత్రమైన మక్కా నగరంలో జరుగుతుంది. ఆ రోజే (ఈ నెల 17న) ప్రపంచంలోని ముస్లింలంతా పండుగ జరుపుకుంటారు. దీన్నే 'ఈద్-ఉల్-జుహ' అని, 'బక్రీద్' అని, 'ఈదెఖుర్బాన్' అని రకరకాలుగా వ్యవహరిస్తారు.

ఆధ్యాత్మికం.. ఆహ్లాదం.. వినోదం

● పర్యాటకంగా మేడారం అభివృద్ధికి ప్రణాళిక ● స్మృతివనం ఏర్పాటుతో పెరగనున్న సందర్శకులు



మేడారంలో ఆదివాసీల కళాప్రాంగణం



మేడారంలోని గిరిజన మ్యూజియం

ములుగు, జూన్ 16: మేడారం పరిధిలోని రెడ్డిగూడెం వద్ద జంపన్నవాగును ఆనుకొని ఉన్న 25ఎకరాల స్థలాన్ని స్మృతివనం కోసం ఎంపిక చేశారు. 2024మహాజాతర ఏర్పాట్ల సమయంలోనే రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులకు చేసిన సూచనలతో స్మృతివనానికి శ్రీకారం చుట్టారు. స్థల పరిరక్షణ కోసం ప్రహరీగోడ నిర్మాణాన్ని మొదలు పెట్టారు. అయితే జాతర తర్వాత పనులు ముందుకు సాగలేదు. జాతరకు వచ్చే భక్తులు ఎక్కువగా విడిదిచేసే ప్రదేశాలలో జంపన్నవాగు, రెడ్డిగూడెం పరిసరాలు ప్రధానమైనవి. గద్దెలకు కేవలం కిలోమీటర్ దూరంలోనే ఉండటం, పుణ్యస్నానాల అనంతరం ఈ మార్గం గుండానే వనదేవతల దర్శనానికి వెళ్తుండటంతో స్మృతివనం భక్తులను పూర్తిస్థాయిలో అలరించనుంది. రాష్ట్ర పర్యాటక, దేవాదాయ శాఖ అధికారులు డీటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) రూపొందిస్తున్న నేపథ్యంలో వచ్చే జాతర నాటికి స్మృతివనం భక్తులకు అందుబాటులోకి వస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

- ఆకట్టుకుంటున్న చిలుకలగుట్ట కుడ్య చిత్రాలు

సమ్మక్క తల్లి కుంకుమ బరిణె రూపంలో కొలువైన మేడారంలో అత్యంత విశిష్టత కలిగిన చిలుకలగుట్ట ఇప్పుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రహరీగోడ పై గతంలో రంగులతో వేసిన చిత్రాల స్థానంలో కుడ్య చిత్రాలను రూపొందించడం జరిగింది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సమ్మక్క, సారలమ్మల చిత్రాలను అందంగా తీర్చిదిద్దారు. గుట్ట పరిరక్షణ చర్యలను మరింత విస్తరించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. సుమారు 800ఎకరాలలో విస్తరించి ఉన్న చిలుకలగుట్టను 2018లో అప్పటి రాష్ట్రప్రభుత్వం ముగ్గురు పూజారుల పేరిట ఐటీడీఏ ద్వారా ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టా చేసింది.

- గిరిజన మ్యూజియం, ఓపెన్ థియేటర్

గద్దెలకు సమీపంలో నిర్మించిన గిరిజన మ్యూజియం, హంపి ఓపెన్ థియేటర్ జాతర భక్తులను పూర్తిస్థాయిలో ఆకట్టుకోలేకపోతున్నాయి. మ్యూజియం నిర్వహణలో లోపాలున్నాయి. ఆదివాసీ సంస్కృతి, జీవన విధానాలను ప్రతిబింబించేలా వస్తువులను ఇక్కడ అందుబాటులో ఉంచారు. అయితే జాతర సమయంలో మాత్రమే భక్తులకు సదుపాయాలు కల్పిస్తున్నారు. సాధారణ రోజుల్లో మ్యూజియానికి వచ్చేవారి సంఖ్య తక్కువే. అక్కడ మ్యూజియం ఉందనే విషయం ఎక్కువ మందికి తెలియకపోవడం గమనార్హం. పక్కనే ఉన్న ఆదివాసీ కళాప్రాంగణం ఓపెన్ థియేటర్‌లో జాతర జరిగే నాలుగైదు రోజుల్లో మాత్రమే ఆదివాసీ కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. థింసా, గుస్సాడి, కొమ్ము నృత్యాలు, వనదేవతల ప్రాశస్త్యాన్ని, చరిత్ర ను చాటుతూ ప్రదర్శించే నాటికలను తిలకించే ందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు. మ్యూజియం ప్రాంగణంలో తాత్కాలికంగా రూపొం దించే ట్రైబల్ విలేజ్ సెట్టింగ్ కూడా ఆకట్టుకుం టుంది. గడ్డి గుడిసెలు, ఎడ్లబండ్లు, ఆదివాసీలు ఉపయోగించే సంప్రదాయ పనిముట్లు తదితర వస్తువులను ప్రదర్శనకు ఉంచుతారు. అయితే జాతర అనంతరం కూడా ఇవన్నీ అందుబాటులోకి వస్తే భక్తులు, పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయి. ప్రధానంగా సెలవు రోజులు, వీకెండ్‌లలో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్మృతివనం నిర్మాణంతో భక్తుల ఆకాంక్ష కొంతమేరకు నెరవేరుతుంది.

- శాశ్వత నిర్మాణాలపై ముందుకు..

2018జాతర సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం గద్దెల విస్తరణ, సదుపాయల కల్పనకోసం భారీ ప్రకటన చేశారు. రూ.200కోట్ల నిధులతో 200ఎకరాలలో మేడారాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. కానీ, ఆచరణ సాధ్యం కాలేదు. అయితే అప్పటి అధికార యంత్రాంగం సమర్పించిన డీపీఆర్ భద్రంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా 2024మహాజాతర ఏర్పాట్లకు ఆటంకం ఏర్పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పడటం, సమయం తక్కువగా ఉండడంతో శాశ్వత నిర్మాణాలను వాయిదావేసి తాత్కాలిక ప్రాతిపదికన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చారు.

ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలకోడ్ కూడా ముగియడంతో జాతర అభివృద్ధి, శాశ్వత నిర్మాణాలపై దృష్టిసారించారు. గత జాతరకు ముందు జిల్లా యంత్రాంగం సమర్పించిన నివేదికతో పాటు సవరించిన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నారు. మళ్లీ 2026లో మహాజాతర జరుగుతుండగా ఈలోగానే యాక్షన్‌ప్లాన్‌ను అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అధికారు లు అందుకు సమాయత్తమవుతున్నారు.

- స్మృతివనం ప్రతిపాదన హర్షనీయం

కొక్కెర రమేష్, సమ్మక్క పూజారి



మేడారంలో వనదేవతలకు స్మృతి వనం నిర్మించడం హర్షించతగిన విషయం. వనదేవతలైన సమ్మక్క, సారలమ్మలకు రూపం లేదు. పులి, జింకలు వారి వాహనాలని భక్తులు నమ్ముతుంటారు. భక్తుల నమ్మకాన్ని నిరూపించేలా వారి చరిత్ర, స్మృతులను తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు. స్మృతివనం ఏర్పాటుతో జాతరకు మరింత వైభవం రానుంది.

తల్లుల చరిత్ర ఆసక్తికరంగా ఉంటుంది

వల్లపు స్వామి, గజ్వేల్



సమ్మక్క, సారలమ్మ చరిత్ర ఆసక్తిక రంగా ఉంటుంది. వారి గురించిన మరిన్ని విశేషా లతో స్మృతివనం ఏర్పాటు చేస్తే తల్లుల గురించి తెలుసుకునేందుకు నాలాంటి భక్తులు ఎంతోమంది వస్తారు. నేను మేడారానికి రావడం ఇదే ప్రథమం. సంతానం కలగాలని దేవతలను ముడుపు కడితే మాకు పాప పుట్టింది. మొక్కు తీర్చుకునేందుకు ఇక్కడికి వచ్చాం.

హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి

దనసరి సీతక్క, రాష్ట్రమంత్రి



మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా సాధనకోసం రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంది. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో త్వరలో మంత్రుల బృందంతో కేంద్రం వద్దకు వెళ్తాం. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. మేడారం సమగ్రాభివృద్ధికోసం వనదేవతల భక్తురాలిగా, మంత్రిగా కృషిచేస్తా.





మార్నేనిని సత్కరిస్తున్న కార్పొరేటర్ అరుణ విక్టర్

మార్నేనిని కలిసిన కార్పొరేటర్

సంగెం, జూన్ 16: తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావును 43 డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్ ఆదివారం మర్యాదపూర్వకంగా హనుమకొండలో కలిసి సత్కరించారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన రవీందర్‌రావు తెలంగాణ ప్రజలకు తగిన న్యాయం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాస్కె శ్రీలేఖ పాల్గొన్నారు.



ఆలయం వద్ద సమావేశమైన అభివృద్ధి కమిటీ బాధ్యులు

శివశక్తి వినాయక మందిర్‌ను అభివృద్ధి చేయాలి

ఖిలావరంగల్, జూన్ 16 : శివశక్తి వినాయక్ మందిర్‌ను అభివృద్ధి చేసుకుందామని ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులు తెలిపారు. ఖిలావరంగల్ పెట్రోల్‌పంపు ఆలయంలో ఆలయ అభివృద్ధిపై ఆదివారం స్థానిక పెద్దలు సమావేశమయ్యారు. ఆలయంలో శివలింగం, వినాయకుడు, నందీశ్వరుడి విగ్రహాల పునర్‌ప్రతిష్ఠాపన కొరకు ఆగస్టు 26, 27, 28 తేదీలలో మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక నాయకుడు సిద్దం రామన్న విగ్రహాలను అందించనున్నారు. బైరబోయిన దామోదర్ యాదవ్, గజ్జెల శ్యామ్, డాక్టర్ రమేష్, డాక్టర్ సంపత్, చక్రధర్, నల్లకుంట రవి, కమ్మ రామ్మోహన్ నాయుడు పులిచేరు శ్రీనివాసులు విరాళాలు అందించారు.

సహకార పొదుపు సంఘం ఏర్పాటు

శంభునిపేట, జూన్ 16: సహకార సంఘాలతో సామాజిక, ఆర్థిక భద్రత కలుగుతుందని న్యూ విశ్వనాథ పరస్పర సహకార పొదుపు సంఘం డైరెక్టర్ కర్నె రవీందర్ అన్నారు. ఆదివారం శంభునిపేట విశ్వనాథకాలనీలో కాలనీ వాసులు పొదుపు సంఘం ఏర్పాటు చేసుకున్నారు. అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేయూ ప్రొఫెసర్ గోపు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సంఘం డైరెక్టర్లుగా కర్నె రవీందర్, కత్తి ఎల్లగౌడ్, కంది శ్రీధర్‌రెడ్డి, సల్లంకొండ సురేష్, వేముల శ్రీకాంత్, సార్ల సంజీవ్, బండారి భాస్కర శర్మ, గండె మమత, ఇంజమూరి భాగ్య, ఆర్గనైజర్లుగా కర్నె వాసుదేవ్, వేముల రంజిత్, కొమురవెల్లి కార్తిక్, నాంపల్లి లక్ష్మీలు, ముఖ్యసలహాదారులుగా తోట రవీందర్, ఆకవరం లక్ష్మణమూర్తి, బేతి నరసింహమూర్తి, వలుపదాసు కృష్ణ, ముచ్చ వెంకట్‌రెడ్డి, న్యాయ సలహాదారులుగా బిల్లా ప్రభాకర్, కత్తి సాంబయ్య, విలాసాగరం మాధవ్, వసునూటి మౌలిక ఎన్నికయ్యారు.

చిన్నకు తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా అవార్డు



అవార్డుతో చిన్నాను సత్కరిస్తున్న ట్రస్టు బాధ్యులు

శంభునిపేట, జూన్ 16 : తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించే వారికి ఇచ్చే సేవా అవార్డుల్లో భాగంగా ఉర్సు ఎస్సీ కాలనీకి చెందిన కలకోట్ల చిన్నాకు వైద్య సేవా అవార్డు లభించింది. ఆర్ఎంపీ వైద్యుడిగా పేదలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్న సేవలను గుర్తించిన అవార్డుతో సత్కరించింది. ఆదివారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో చిన్నాకు అవార్డును అందజేశారు. అలాగే, భారతీయ సంప్రదాయ యోగాశాస్త్రాన్ని ప్రజలకు వివరిస్తూ యోగాపై అవగాహన కల్పిస్తున్న ఉర్సు ప్రాంతానికి చెందిన తల్లి, కుమారులు అయిన కలకోట్ల కల్పన, కలకోట్ల వర్షిత్‌లకు యోగా రంగంలో చేస్తున్న సేవలకు సేవా అవార్డు అందించారు.

ప్రమాదకరంగా పోతన రోడ్డు

• రోడ్డుకు ఇరువైపులా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు • కానరాని స్పీడ్ బ్రేకర్లు • చెత్తా చెదారంతో నిండిన డ్రైనేజీ పెద్దకాల్వ



హంటర్‌రోడ్డు నుంచి పోతన రోడ్డుకు వెళ్లే మూలమలుపులో జంక్షన్ లేక వాహనాల ఇష్టారాజ్యం



రోడ్డును ఆనుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు



పోతన రోడ్డు మధ్యలోనే మురికి కాల్వ నాలా

వరంగల్ చౌరస్తా, జూన్ 16: నగరంలో నుంచి భారీ వాహనాల రద్దీని తగ్గించేందుకు వరంగల్ ఎంజీఎం పోతన రోడ్డు మీదుగా ఆరెపెల్లి హనుమాన్ జంక్షన్ నుంచి ఆటోనగర్ మీదుగా వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే, ఈరోడ్డు గుండా ప్రతీరోజు వందలాది ప్రైవేటు వాహనాలు, ప్రైవేటు బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంత ప్రాముఖ్యమున్న పోతన రోడ్డు ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. స్పీడ్ బ్రేకర్ లేకపోవడం, ఇరువైపులా ఇళ్ల నిర్మాణాలు ఉండడం వేగంగా వచ్చే వాహనాలతో స్థానికులు జంకుతున్నారు.

హంటర్‌రోడ్డులో జంక్షన్ ఏదీ..

ఖమ్మం జిల్లా నుంచి కరీంనగర్ జిల్లాకు, కరీంనగర్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లాకు వెళ్లే భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే హంటర్‌రోడ్డు, పోతన రోడ్డుకు వెళ్లే దారిలో జంక్షన్ లేకపోవడం తో వాహనాలు రాకపోకలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. హంటర్‌రోడ్డు మధ్యలో పోతన రోడ్డు అండర్ బ్రిడ్జికి వెళ్లే రోడ్డు వై ఆకారంలో ఉండడంతో ఇప్పటి వరకు అధికారులు ఈ సెంటర్‌లో జంక్షన్ ఏర్పాటు చేయలేదు. రాత్రి వేళల్లో వాహనాల స్పీడ్ పోతన రోడ్డులో కాలువ ఉండడం ఇరుకు రోడ్డుతో ప్రజలకు ఇబ్బందిగా మారింది.

శ్మశాన వాటిక ముందు స్పీడ్ బ్రేకర్లు లేవు..

రామన్నపేట, పాపయ్య పేట ప్రాంతాలకు చెందిన ఏకైక శ్మశాన వాటిక మోక్షారామం శ్మశానవాటిక. శ్మశాన వాటికకు వచ్చే వాహనాలకు పార్కింగ్ చేయడానికి స్థలం లేదు. దీంతో శ్మశాన వాటిక ముందే రోడ్డు ఉండడంతో ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. దీంతోపాటు ఎదురుగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు డ్రెయినేజీ నాలా ఉండటంతో ఇరుకు రోడ్డుగా ఉండి ప్రమాదాలకు కారణమవుతోంది.

పెద్ద కాల్వను శుభ్రపర్చాలి..

హంటర్‌రోడ్డు నుంచి పోతన నగర్ వరకు ఉన్న పెద్ద కాల్వ (డ్రెయినేజీ) రోడ్డు పక్క ఉండడం ప్రమాదకరంగా మారింది. ఇదే కాకుండా గత వర్షాకాలంలో భారీ వర్షాలతో పోతన రోడ్డు ప్రాంతం మొత్తం మునిగిపోయింది. డ్రెయినేజీలో చెత్త చెదారం పేరుకుపోవడం భద్రకాళి బండ్ నిర్మాణ ప్రాంతంలో పెద్దమోరి మరమ్మతు పూర్తి చేయక పోవడం శోచనీయం. వర్షాలు రానున్న నేపథ్యంలో మళ్లీ ఈ ప్రాంతం వరదలతో నిండకుండా మురికి కాల్వ శుభ్రపర్చి రోడ్డుపై నీరు నిల్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖిలావరంగల్, జూన్ 16 : ఖిలావరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1978-79 టెన్త్ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలుసుకుని నాటి మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈమేరకు పాఠశాలలో విద్యార్థుల మౌలిక వసతుల కొరకు షెడ్డు నిర్మాణంతోపాటు పోడియంను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బజ్జూరి బుచ్చయ్య, పోశాల శ్రీనివాస్‌గౌడ్, వేల్పుల రవికుమార్, పోశాల సంపత్ కుమార్, మట్టెవాడ సదానందం, పాలకుర్తి వేంకటేశ్వర్లు, మద్దెల రవీందర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో బెల్లంకొండ రమేష్, బండి కోటేశ్వర్, పాలకుర్తి సత్యనారాయణ, గుర్రం రవీందర్, ఎస్.సుదర్శన్, పి.సంపత్, రవీందర్ పాల్గొన్నారు.

● కరీమాబాద్ : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉర్సు బైపాస్ రోడ్డులోని తాళ్ల పద్మావతి హై స్కూల్లో జరిగింది. గిర్మాజీపేటలోని సరస్వతి ఉన్నత పాఠశాల 1984-85 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ మేరకు నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో బిల్ల రవి, మాచన ప్రేమ్‌సాగర్, వెల్దండి సుధాకర్, బోడకుంట్ల సంపత్, వరియోగుల శ్రీనివాస్, నాగుల జగన్, దాసరి రమేష్, సాంబశివుడు, గౌస్, యాదగిరి, సుష్మ, వీణా, గీత, సుభాషిణి, పద్మ పాల్గొన్నారు.

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా హరీశ్‌రెడ్డి?

ఈ నెల 18 విడుదల కానున్న జీవో



రావుల హరీశ్‌రెడ్డి

నెక్కొండ, జూన్ 16: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డిని నియమిస్తూ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదివారం సాయంత్రం ఫైల్‌పై సంతకం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. నెక్కొండ మార్కెట్ చైర్మన్ పదవీ గత ఐదు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంటుంది. గతంలో చైర్మన్ పదవీ ఎస్సీకి రిజర్వు కావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన సమయంలో పలువురు చైర్మన్ పదవిని పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు.

అయితే కొన్ని కారణాల వల్ల గత ప్రభుత్వ పాలకులు చైర్మన్ పదవికి ఎవరిని ఎంపిక చేయలేదు. ప్రస్తుతం చైర్మన్ పదవి జనరల్ కేటగిరికి రిజర్వు కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల హరీశ్‌రెడ్డిని నియమించాలంటూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రభుత్వాన్ని కోరడంతో హరీశ్‌రెడ్డిని నియమించినట్లు సమాచారం. అయితే సోమవారం బక్రీద్ పండుగ ప్రభుత్వ సెలవు కావడంతో ఈ నెల 18న జీవో విడుదల చేస్తారని తెలిసింది. కాగా, నియామకం విషయమై రావుల హరీశ్‌రెడ్డికి మార్కెటింగ్ శాఖ నుంచి ఫోన్‌ద్వారా సమాచారం వచ్చినట్లు అధికార పార్టీ నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా మార్కెట్ చైర్మన్ పదవీకి పట్టిన గ్రహణం హరీశ్‌రెడ్డి నియామకంతో వీడనుంది.

పడకేసిన పారిశుధ్య పనులు



గీసుగొండ, జూన్ 16: కొనాయిమాకులలో డ్రైనేజీ పనులను పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 8 నెలలుగా డ్రైనేజీ పారిశుధ్య పనులు చేపట్టకపోవటంతో చెట్లు పెరిగాయని వాపోతున్నారు. వాటర్ ట్యాంక్ సమీపంలో కొత్తగా నిర్మించిన ఇండ్లలోకి వెళ్లాలంటే కష్టంగా మారుతుందని వాపోతున్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా నుంచి వర్షపు నీరు వాటర్‌ట్యాంక్ సమీపంలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టక పోవటంతో చెట్లు పెరిగి మురుగు, వర్షపు నీరు పోలేని పరిస్థితి దాపురించిందని మండిపడుతున్నారు. దీనికి తోడు చెత్త చెదారం, ప్లాస్టిక్ బాటిళ్లు చేరి జామ్‌కావటంతో దుర్గంధం వస్తోందని వాపోతున్నారు. జంక్షన్ వద్ద గతంలో వేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారటంతో విద్యుత్ అధికారులు దానిని తీసేసి పక్కకు జరిపిపెట్టారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు ఉన్న పెన్సింగ్ తీగెను మాత్రం తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతుందని గ్రామపంచాయతీ సిబ్బంది అంటున్నారు.

గోదావరిలో యువకుడి గల్లంతు



అఖిల్(ఫైల్)

మహదేవపూర్, జూన్ 16 :భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఓ యువకుడు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తూ గల్లంతయ్యాడు. ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ నగరానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు గరికపాటి ప్రవీణ్, రజిని దంపతుల కుటుంబ సమేతంగా కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి వచ్చారు. స్నానాలు ఆచరించేందుకు గోదావరి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో వీరి కుమారుడు అఖిల్ (19) గోదావరి మధ్యలోకి వెళ్లి ఊబిలో చిక్కుకొని గల్లంతయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు కాళేశ్వరం పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై భవానీప్రసాద్ అక్కడికి చేరుకొని గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభించలేదు. ప్రవీణ్, రజిని దంపతులకు కుమారుడు అఖిల్‌తోపాటు కుమార్తె ఉంది. ఆటో నడుపుకుంటున్న అఖిల్ తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గీసుగొండ, జూన్ 16: ఊకల్‌కకు చెందిన మండల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబానికి సామాజికవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం పంపించగా స్థానిక నాయకులు ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, శ్రీకాంత్, రాజ్‌కుమార్, రాంబాబు, సుభాష్, నర్సింహరావు, మల్లేష్ పాల్గొన్నారు. మనుగొండకు చెందిన నల్ల సరోజన, మాదాసి స్వామిలు కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరికి ఉపాధ్యాయురాలు ముత్తినేని జయలక్ష్మి ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున అందచేశారు.

అంతర్ రాష్ట్ర కార్ల దొంగల ముఠా అరెస్టు

(3వ తరువాయి)

దుర్గం సందాన్, కొశెట్టి రాజేష్, మహమ్మద్ జాబీర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలుగు స్విఫ్ట్ డిజైర్ కార్లు, ఒక ఇన్నోవా వాహనాన్ని స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. స్వాధీనపర్చుకున్న వాహనాల విలువ రూ.70లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు చేధించడంలో ప్రతిభ కనబర్చిన మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.కుమార్, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్లు అలీ, శివ, విజయ్‌కాంత్, హరికాంత్, జి.రాజేందర్, సల్మాన్‌లను డీసీపీ అబ్దుల్ బారి అభినందించారు. సమావేశంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

వంచనగిరి రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తియ్యేదెప్పుడో?



బ్రిడ్జి నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేసిన దృశ్యం

గీసుగొండ, జూన్ 16: మండలంలోని వంచనగిరి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా, పూర్తికాక పోవటంతో ఆ దారి గుండా వెళ్లే విద్యార్థులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి కోటగండి నుంచి వంచనగిరి, శాయంపేట మీదుగా సంగెం వెళ్లేందుకు వీలుగా వంచనగిరి రైల్వే గేటును తొలగించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. రైల్వే గేటుకు ఇరువైపులా 50 మీటర్ల రోడ్డును కూడా తొలగించి అండర్‌పాస్ బ్రిడ్జి పనులు చేపట్టారు. అయితే ఈ దారి గుండానే మోడల్‌స్కూల్, కస్తూర్బా విద్యాలయం విద్యార్థులతోపాటు శాయంపేట, వంచనగిరి గ్రామస్థులు నిరంతరం వందలాదిగా వెళుతుంటారు.

కాగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైల్వే ట్రాక్‌కు ఓ వైపు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. రెండోవైపు పూర్తిచేయక పోవటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సమీపంలో రైల్వే ట్రాక్ కింద చిన్న అండర్ టన్నెల్ ఉండటంతో దాని గుండా ప్రజలు, విద్యార్థులు వాహనాలు వెళుతున్నాయి. అయితే వర్షాకాలంలో అండర్ టన్నెల్ గుండా వర్షపు నీరు ప్రవహించటంతో ప్రమాదకరంగా మారుతుందని గ్రామస్థులు అంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం పనులు చేపట్టి నిర్లక్ష్యంగా ఆపివేయటంతో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మూడు రైల్వే లైన్‌లు ఉండటంతో ఎపుడు ఏ రైలు వచ్చి ఏ ప్రమాద ఘంటికలను మోగిస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వంచనగిరి మార్గంలో బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వంచనగిరి బ్రిడ్జి నిర్మాణం మంత్రి కొండా సురేఖ స్వగ్రామం కావటం, రైల్వే కాంట్రాక్టర్‌గా మంచి గుర్తింపు ఉన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో ఉండటం గమనార్హం.

ప్లాట్ ఫారాల విస్తరణ లేనట్లే...

ఆధునీకరణ సరే.. సౌకర్యాలు కరువు..

తీవ్ర ఇబ్బందుల్లో ప్రయాణికులు

కాజీపేట జంక్షన్‌ను పట్టించుకోని రైల్వే అధికారులు



అమృత్ భారత్‌లో భాగంగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ

కాజీపేట, జూన్ 16: ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ పథకంలో భాగంగా పలు రైల్వేస్టేషన్‌ల ఆధునీకరణ చేపట్టారు. అయితే ఈ పథకం కాజీపేట రైల్వే స్టేషన్‌లో అమలయ్యేలా లేదు. ఇక్కడ ప్లాట్‌ఫారాల విస్తరణ ఇప్పట్లో లేనట్లు కనబడుతోంది. ప్రతీ రోజు 120 రైళ్ల రాకపోకలు, 20వేల మంది ప్రయాణికుల రాకపోకలు, రోజుకు రూ.6లక్షల ఆదాయం ఉన్న కాజీపేట జంక్షన్‌లో బ్రిటీష్‌వారు ప్రారంభించిన నాటి నుంచి ఉన్న ప్లాట్‌ఫారాలు ఇప్పటి వరకు ప్లాట్‌ఫారాలు విస్తరించకుండా ఈ మూడు ప్లాట్‌ఫారాలతోనే నెట్టుకొస్తున్నారు. హైదరాబాద్ - న్యూఢిల్లీ-చెన్నై మార్గాలనుంచి వచ్చే రైళ్లతో ప్లాట్‌ఫారాలు ఖాళీ లేకపోవడంతో స్టేషన్ దూరంలో రైళ్లను నిలిపివేసి ప్లాట్‌ఫామ్ ఖాళీ అయ్యేవరకు వేచి చూడాల్సిన పరిస్థితి.


దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అమృత్ భారత్‌లో కాజీపేట జంక్షన్ ఆధునీకరణ కోసం గత ఏడాది రూ.40కోట్లతో విమానాశ్రయం తరహాలో కాజీపేట జంక్షన్‌లో ఉన్న భవనాలు కూల్చివేసి భవనాలు నిర్మిస్తున్నారు. కానీ ప్లాట్‌ఫారాల విస్తరణకు చొరవ చూపట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొత్త రైళ్లు ప్రారంభించొచ్చు..

రైళ్లద్వారా ప్రయాణించే ప్రయాణికులు సరైన రైళ్లు లేకపోవడంతో ఇతర మార్గాలను వెతుకుతున్నారు. ప్రయాణికులు, న్యూఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, తిరుపతి, పాట్నాతోపాటు టూరిజం స్థలాలకు వెళ్లే నిత్యం కిక్కిరిసోతుంటాయి. వాటికూడా కనీసం మూడు నెలల ముందే టికెట్‌లు రిజర్వేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి. ఒక వేళ ఇక్కడే సరిపోను ప్లాట్‌ఫారాలు ఉంటే ఇక్కడినుంచే కొత్త రైళ్ల ప్రారంభించొచ్చని రైల్వే కార్మిక నాయకులు అంటున్నారు. అందుకు కావాల్సిన పిట్‌లైన్ అంటే నూతనంగా రైళ్ల ప్రారంభించి మెయింటనెన్స్ చేసి సరైన ఫిట్ లైన్‌లు సైతం కాజీపేటలో ఉన్నాయని రైల్వే అధికారులు అంటున్నారు.

అసౌకర్యాలకు నిలయం

ఉత్తర భారత దేశాలను కలిపే కాజీపేట జంక్షన్ నిత్యం సమస్యల వలయంలో ఉంటుంది. ప్రతీరోజు వేలాదిగా ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్లాట్‌ఫారాలలో తాగునీరు లేక ప్రయాణికులు అల్లాడుతున్నారు. ప్లాట్‌ఫారాలలో రైళ్లలో టాయిలెట్స్ లేక ఇబ్బందులు, కిక్కిరిసిపోయే రైళ్లకు కనీసం జనరల్ బోగీలు పెంచాలనే ధ్యాస కూడా అధికారులకు లేదనే విమర్శలు లేవనెత్తున్నారు. ఆధునీకరణ పేరుతో కోట్లు నిధులను కేటాయించి రైల్వే స్టేషన్‌లకు రంగులద్ది, సోకులతోపాటు రైల్వే శాఖకు ఆదాయాన్నిచ్చే రైల్వే ప్రయాణికులకు సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



WANTED

★ సఖి సెంటర్ వరంగల్‌లో పని చేయుటకు జీబ్ వర్కర్స్-2, డిగ్రీలో SOC/BSW/PSY లో పాసైన మహిళ అభ్యర్థులు, సెక్యూరిటీ గార్డ్-1, 10th Pass అయిన పురుష అభ్యర్థి కావలెను. సం.ప్ర. : 7093222005, syongo@gmail.com AJW-186139

WANTED

★ Urgent Requirement for corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali : 12th & Best Talking Skills, Vacancies - 30, Salary + Incentives etc.. Job Locationg : HNK. Cont : +91 9032744373 AJW-7605

కావలెను

★ మా ఇంట్లో ఇద్దరు పిల్లలని చూసుకుంటూ ఇంట్లో పనిచేసుకుంటూ మా ఇంట్లో ఉండే ఆయమ్మ కావలెను. ఉచిత భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్రః 9849493190 AJW-14248

WANTED

★ Wanted Teachers to Teach I to VII Class Maths and English Subjects. Salary : 10,000 to 15,000/-. Contact / Send your Resume. Shantiniketan High School, DS Temple lane, Pinnavari Street, Warangal, Cell : 7995850051 AJW-17112

అడ్మిషన్స్‌కి సంప్రదించండి

★ నర్సింగ్, ఓ.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియోగ్రఫీ, ఆప్తాల్మిక్, ఆర్థోపెడిక్. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014 AJW-186123

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875 AJK-186880

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

FLATS FOR SALE

★ హన్మకొండ గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK (1318 SFT), 3BHK (1688 SFT) ఫ్లాట్స్ అమ్మబడును. సం.ప్ర. : 9281131001 AJW-3902

వెన్నెల కన్‌స్ట్రక్షన్స్

★ ప్లాట్ ఫర్ సేల్ HNK. మా వద్ద మధ్యతరగతి వారికి తగిన బడ్జెట్‌లో ప్లాట్లు అమ్మబడును. ధర : 6000/- నుండి. వెన్నెల డవలప్పర్స్. సెల్ : 9849061170 AJW 186232

రియల్ ఎస్టేట్ ఏజెన్స్‌కి, కస్టమర్లకి శుభావార్త

★ మా యొక్క TR రియల్ ఎస్టేట్ & ప్రాపర్టీ పోరామ్ లేదా మా వెంచర్‌ని విజిట్ చేయండి - లక్కీ డ్రాలో 1,00,000/- నగదు బహుమతి గెలుచుకోండి. సంప్రః 9666864866 - సిరి. AJW-186130

TO-LET

★ హసన్‌పర్తి అంబేద్కర్ ఎదురుగా Commercial బిల్డింగ్ సెల్లార్ కలిగినది. 2 షట్టర్లు గలది 2nd Floor, 1100 Sft గల కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సెల్ : 9533179097 AJW-186234

TO-LET

★ 3 Shutters (720sft) South Facing, at hunter Road Main Road, adjusent to zoopark for Rent with furniture, suitable for electrical, Sanitary & Painting Shop. Cont : 9849652662 AJW-186136

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్

★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కానీ, బిల్డింగ్ లీకేజీ సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119 AJH-002469

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232




ఇక ప్రతీ సోమవారం విద్యుత్ శాఖ ప్రజావాణి

నర్సంపేట, జూన్ 16 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతీసోమవారం ప్రజావాణి కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డీఈ శ్రీధర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలోని సెక్షన్ ఆఫీసులలో ప్రతీ సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్య క్రమం కొనసాగుతుందన్నారు. డివిజన్‌లోని సెక్షన్ ఆఫీసులలో ఆయామండలాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే ప్రజావాణిలో అధికారుల దృష్టికితీసుకెలితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. నర్సంపేటలో సబ్‌స్టేషన్ ఆవరణలోని సెక్షన్ ఆఫీసుతో పాటు డీఈ కార్యాలయంలో ప్రతీసోమవారం జరిగే ప్రజావాణిలో విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు పోవాలని, ప్రజావాణి కార్య క్రమాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా హరీశ్‌రెడ్డి?

• ఈ నెల 18 విడుదల కానున్న జీవో



నెక్కొండ, జూన్ 16 : నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డిని నియమిస్తూ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదివారం సాయంత్రం ఫైల్‌పై సంతకం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. నెక్కొండ మార్కెట్ చైర్మన్ పదవీ గత ఐదు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంటుంది. గతంలో చైర్మన్ పదవీ ఎస్సీకి రిజర్వు కావడంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన సమయంలో పలువురు చైర్మన్ పదవిని పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల గత ప్రభుత్వ పాలకులు చైర్మన్ పదవికి ఎవరిని ఎంపిక చేయలేదు. ప్రస్తుతం చైర్మన్ పదవి జనరల్ కేటగిరికి రిజర్వు కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల హరీశ్‌రెడ్డిని నియమించాలంటూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రభుత్వాన్ని కోరడంతో హరీశ్‌రెడ్డిని నియమించినట్లు సమాచారం. అయితే సోమవారం బక్రీద్ పండుగ ప్రభుత్వ సెలవు కావడంతో ఈ నెల 18న జీవో విడుదల చేస్తారని తెలిసింది. కాగా, నియామకం విషయమై రావుల హరీశ్‌రెడ్డికి మార్కెటింగ్ శాఖ నుంచి ఫోన్‌ద్వార సమాచారం వచ్చినట్లు అధికార పార్టీ నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా మార్కెట్ చైర్మన్ పదవీకి పట్టిన గ్రహణం హరీశ్‌రెడ్డి నియామకంతో వీడనుంది.

బాలికను హత్యచేసిన నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు వెంకన్న నాయక్

నెక్కొండ, జూన్ 16 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్కా తండాకుచెందిన 14ఏళ్ల బాలిక బానోత్ వసంతబాయిపై అత్యాచారం జరిపి, హత్యచేసి శవాన్ని దగ్ధం చేసిన నిందితులను గుర్తించి ఎన్‌కౌంటర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మాలోతు వెంకన్ననాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నెక్కొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవనోపాధి కోసం బానోతు నరేష్ కుటుంబం హైదరాబాద్ శివారు మియాపూర్‌కు వలసవెళ్లి కూలీ పనులు చేసుకుంటున్నారన్నారు. అయితే ఈ నెల 7వ తేదిన నరేష్ కుమార్తె కిరాణం షాపుకు చాక్లెట్ల కోసం వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఈ విషయాన్ని పోలీసుకు ఫిర్యాదు చేసిన బాలిక కుటుంబ సభ్యులు బాలిక కోసంవెతుకుతున్నారన్నారు. 14వ తేదిన బాలిక శవం చెత్తకుప్పలో దగ్ధమవుతున్న విషయాన్ని స్థానికులు బాలిక కుటుంబ సభ్యులకు తెలుపగా వెంటనే వెళ్లిన కుటుంబ సభ్యులు చెత్తకుప్పలో కాలుతున్న శవాన్ని చూసి బోరున విలపించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే బాలిక ప్రాణాలు దక్కేవన్నారు. నిందితులను గుర్తించి ఎన్‌కౌంటర్ చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీజీఆర్‌పీఎస్ వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బాదావత్ సంతోష్‌నాయక్, రాజునాయక్, నెక్కొండ మండల అధ్యక్షుడు మారుతి శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు కిక్కు..!

నెలవారి మామూళ్లతో వైన్స్ యజమానులకు సహకారం

మద్యం షాపుల ఇష్టారాజ్యం..!

అనుమతి లేకున్నా సిట్టింగ్ ఏర్పాటు

నాణ్యత లేని ఫుడ్ క్యాంటీన్‌లు



మద్యం షాపులో నిబంధనలకు విరుద్ధంగా వేసిన కుర్చీలు



వర్ధన్నపేటలో మద్యం షాపు

వర్ధన్నపేట, జూన్ 16: మద్యం షాపుల యజమానులు ఇచ్చే మామూళ్లతో అధికారులకు కిక్కెక్కుతోంది. దీంతో మద్యం షాపులు పాటించాల్సిన కనీస నిబంధనల పట్ల పర్యవేక్షణ కరువైంది. నెల నెలా ఇచ్చే మామూళ్లను తీసుకుని వైన్స్ యజమానులకు సహకరించడంతో మద్యం షాపులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. అడిగే వారు లేకపోవడంతో షాపులను సైతం ఎప్పుడు తీస్తున్నారో, ఎప్పుడు మూస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ఎప్పటికప్పుడు షాపులను తనిఖీ చేసి స్టాక్ విలువలు, మద్యం బ్రాండ్లను పరిశీలించి, అకౌంట్ రిజిస్టర్ సరిగ్గా ఉందో లేదో చూసుకుని, ఇన్‌స్పెక్షన్ బుక్ రాయాల్సిన అధికారులు అవేమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరు పట్ల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నెలవారి మామూళ్లు ఇలా..

ప్రతి నెలా ఎక్సైజ్ అధికారులతో పాటు సివిల్, జిల్లా ఎక్సైజ్, డీటీఎఫ్, ఎస్‌టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, స్పెషల్ స్క్వాడ్ అధికారులకు మామూళ్లు ముడుతున్నట్లు వైన్స్ యజమానులు బహిరంగంగానే చెపుతున్నారు. ఎక్సైజ్ అధికారులకు నెలకు రూ. 35వేల నుంచి రూ.40 వేల వరకు, సివిల్ పోలీసులకు రూ. 20వేల నుంచి రూ.30 వేల వరకు, ఇతర అధికారులకు మూడు నెలల వారీగా రూ.30వేల నుంచి రూ.50 వేల వరకు ముట్ట చెపుతున్నారని సమాచారం. తద్వారా తమ జోలికి ఎవరు రాలేరని, మద్యం షాపులు ఎలా నడిపినా అడగరని వైన్స్ యజమానులు చెపుతున్నారు. ఇక అధికారులకు భోజనాలు, టిఫిన్లు, ఏమైన విందు కార్యక్రమాలు ఉంటే మద్యం బాటిళ్లు పంపించడంతో మద్యం షాపులు ఇష్టానుసారంగా నడుస్తున్నాయి.



విక్రయిస్తున్న నాణ్యతలేని తిను బండారాలు

యథేచ్ఛగా నిబంధనలకు పాతర..

వర్ధన్నపేట మండలంలో నాలుగు వైన్స్ షాపులు, రెండు బార్లు ఉన్నాయి. ఇల్లంద గ్రామంలో ఒక వైన్స్ షాపు ఉండగా, మూడు వైన్సులు, రెండు బార్లు మునిసిపాలిటీ పరిధిలో ఉన్నాయి. బార్లు ఉన్న కారణంగా వైన్స్ షాపుల్లో సిట్టింగ్‌కు ప్రభుత్వ అనుమతి లేదు. పర్మిట్ రూం సౌకర్యం ఉన్నప్పటికీ పరిమితంగానే ఉండాలి. కానీ వైన్స్ షాపుల యజమానులు ఆటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన పర్మిట్ రూంలను విశాలంగా ఏర్పాటు చేసి అందుబాటులో కుర్చీలు వేసి సిట్టింగులు నడుపుతూ మద్యం తాగిస్తున్నారు. మద్యం షాపులో తప్పకుండా మద్యం ప్రియుల కోసం నీరు ఉండాలి. కానీ, అవి ఇక్కడ కనిపించవు. మరుగుదొడ్ల సౌకర్యం మచ్చుకైనా ఉండదు. 21 సంవత్సరాల లోపు వయసు గల వారికి మద్యం అమ్మడం నేరమనే బోర్డులు, స్టాక్ విలువలు, బ్రాండ్ల వివరాల ప్రదర్శన ఉండదు. కానీ, యథేచ్ఛగా చిన్న పిల్లలకు సైతం మద్యాన్ని విక్రయిస్తున్నారు. పార్కింగ్ సౌకర్యం సైతం లేకపోవడంతో రోడ్ల పైనే వాహనాలను నిలిపి మద్యం ప్రియులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పార్కింగ్ లేకపోవడంతో అంబేడ్కర్ సెంటర్‌లోని వైన్స్ షాపు పక్క వీధిలో ఆస్పత్రికి వెళ్లే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

బీర్ల కృత్రిమ కొరత...

మద్యం వ్యాపారులు సరికొత్త దందాకు తెరలేపారు. ఎన్నికల సమయంలో కొంత బీర్ల కొరత ఏర్పడడంతో అప్పట్లో మద్యం ప్రియులు ఇబ్బందులు పడ్డారు. దీన్ని ఆసరాగా చేసుకున్న మద్యం వ్యాపారులు కుమ్మక్కై బీర్లకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. డిపోల నుంచి రేషన్ వైజ్‌గా బీర్లను అందించినప్పటికీ, వాటిని కూలింగ్ పెట్టకుండా మద్యం షాపుల్లో నిల్వచేసి బీర్లులేవని చెపుతున్నారు. అనంతరం వాటిని అధిక ధరలకు గ్రామాల్లోని బెల్టు షాపులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో బీరుపై రూ. 30 నుంచి రూ.50 వరకు ఎక్కువ ధరలకు అమ్మడంతో గ్రామాల్లో ఒక్కో బీరు ధర రూ.200 నుంచి రూ.250 వరకు పలుకుతోంది. దీంతో మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బారులో నుంచి వైన్స్‌కు తరలుతున్న మద్యం...

వర్ధన్నపేట బార్ షాపును దక్కించుకున్న వ్యక్తికి రాయపర్తిలో మద్యం షాపు ఉండడంతో ఇక్కడి నుంచి మద్యాన్ని వైన్స్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బార్ షాపు టార్గెట్ పూర్తి కావడంలో జాప్యం కావడం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యాన్ని కొనుగోలు చేయాలనే ఆలోచనతో తనకున్న మద్యం దుకాణానికి ఇక్కడి నుంచి మద్యాన్ని పంపిస్తున్నాడని సమాచారం.భారీస్థాయిలో బీర్లను డిపో నుంచి నేరుగా వైన్స్‌కు పంపించడం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే మద్యం బాటిళ్లకు బార్‌కోడ్ స్టిక్కరింగ్ ఉంటుందని, బీర్లకు స్టిక్కరింగ్ లేకపోవడంతో ఇక్కడి బీర్లను అక్కడ అమ్ముతున్నట్లు తెలుస్తోంది. స్టాక్ విలువల్లో తేడాలు ఉన్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఇదే బారులో నుంచి సైతం గ్రామాల్లోని బెల్టు షాపులకు గతంలో బీర్లను తరలించే విషయంపై స్థానికులు ఆందోళన చేశారు.

రోజుకు రూ.1.40 లక్షల పైచిలుకేనటా..!?

నల్లమట్టి మాఫియాతో నాయకుల కుమ్మక్కు

శనివారం రాత్రి నుంచి షురూ..

నీటిపారుదల శాఖ అధికారుల అనుమతి లేకుండానే తరలింపు



ఉప్పరపల్లి చెరువులో ప్రొక్లెయిన్‌తో లోడ్ చేస్తున్న దృశ్యం

వర్ధన్నపేట, జూన్ 16 : చెరువుల్లోని నల్ల ఒండ్రు మట్టి తేలికపాటి ఇటుకల తయారీకి ఉపయోగపడుతుండడంతో నల్లమట్టికి పెద్దఎత్తున డిమాండ్ ఏర్పడడానికి తోడు వర్ధన్నపేట నియోజకవర్గం అత్యంత సమీపంలో ఉండడంతోపాటు అధికార, ప్రతిపక్ష పార్టీలను మచ్చిక చేసుకుంటే అధికారులను లోబరుచుకుని వారు ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. మండలంలోని ఉప్పరపల్లి చెరువులో నల్లమట్టి నాణ్యతగా ఉండడంతో దళారుల కన్ను దానిపై పడింది. వారి కన్నుపడిన గత కొన్నేళ్లుగా చెరువు మట్టిని కొందరు ప్రజా ప్రతినిధులతో కుమ్మకై దండుకున్నారని వాటి లెక్కలు తేల్చాల్సిందేనని గ్రామస్థులు పట్టుబట్టడంతో నల్లమట్టిని తరిలించే దళారులు గ్రామంలోని ప్రముఖులను మచ్చిక చేసుకుని ఒకే ప్రొక్లెయిన్‌తో మట్టితీసేందుకు రోజుకు రూ.1.40 లక్షలకు పైగా ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ ఒప్పందాన్ని అతిక్రమించిన దళారులు మరో ప్రొక్లెయిన్‌ను తీసుకురావడంతో వివాదం చెలరేగింది. ఆ దళారులు అధికార పార్టీకి చెందిన నాయకుడిని అక్కడకు రప్పించి వారితో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశారు. రోజుకు రూ.1.40 లక్షలు ఇచ్చిన తరువాతనే చెరువులోని మట్టిని తరలించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.మొదటి రోజు వచ్చాయి. రెండవ రోజుకోసం వారు ఎదురు చూస్తున్నారు.

రాత్రికి రాత్రే వందలాది లారీలు ..

నల్లమట్టిని శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు అత్యధిక తరలింపు సామర్థ్యం కలిగిన వాహనాల్లో వందలాది ట్రిప్పుల నల్ల మట్టిని నగరం సమీపంలోని పలు ఇటుక బట్టీలకు తరలించారు.

గత ఏడాది ..

గత సంవత్సరం ఇదే చెరువులో ఉన్న నీటిని వృథాగా వదిలేసి మట్టిని యథేచ్ఛగా తరలించి లక్షలాది రూపాయలు దండుకున్నారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నిస్తే నాటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల ఒత్తిడి మేరకే అనుమతి ఇచ్చామని గ్రామసభ తీర్మానం ఉందని వివరించారు. నల్లమట్టిని రైతుల పొలాలకు సేంద్రియ ఎరువుగా వాడడానికి మాత్రమే వాడుకోవడానికి ప్రభుత్వం అనుమతినిస్తే, వారు ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని, వారిపై ఏ చర్యలు తీసుకుంటారని ప్రశ్నించడంతో నోరుమెదపలేదు.

అక్కకుంటలో సైతం..

వర్ధన్నపేట పట్టణ శివారు అక్కకుంటలో సైతం నల్లమట్టిని తరలించే కాంట్రాక్టర్‌తో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రతినిధులు కుమ్మక్కై నల్లమట్టిని యథేచ్ఛగా తరలించారు. ఈ సారి సైతం అదే పంథాలో వారు ముందుకు సాగినా అంబేడ్కర్‌నగర్‌కు చెందిన దళిత రైతులు అడ్డుకోవడంతో మట్టి తరలింపు పనులు నిలిచిపోయినా వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



ఉద్యమకరుణదీప్‌ను సన్మానిస్తున్న నాయకులు

నర్సంపేట టౌన్, జూన్ 16 : నీట్‌లో జాతీయ స్థాయిలో ఎస్సీ కేటగిరిలో 499 ర్యాంకు సాధించిన నర్సంపేట పట్టణానికి చెందిన కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ పెద్ద కూతురు ఉద్యమకరుణదీప్‌ను తన నివాసం వద్ద ఏబీఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, ఎంఎస్‌ఎఫ్, ఏపీఎస్‌ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. నీట్ పరీక్షలో 720 మార్కులకు గాను 526 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఎస్సీ కేటగిరిలో 499 ర్యాంకు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ఉద్యమకరుణదీప్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ విద్యార్థిని విద్యనభ్యసించాలన్నారు. ముున్ముందు వైద్య విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి పార్థసారధి, అజయ్, చింతం సిద్ధు, సదిరం వినయ్, ఉషాకిరణ్, రవిప్రకాశ్, శ్రీధర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి



దేవేందర్ (ఫైల్)

వర్ధన్నపేట, జూన్ 16 : విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని రాంధాన్ తండాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. రాంధాన్‌తండాకు చెందిన గుగులోత్ దేవేందర్ (30)అనే రైతు తన సోదరుడి ఇంటిలో కరెంటు రాకపోవడంతో పరిశీలించి తండాకు విద్యుత్ సరఫరావచ్చే ట్రాన్స్‌ఫార్మన్‌ను నిలిపివేసి స్తంభం పైకి ఎక్కి వైర్లు సరిచేస్తున్నాడు. ఈ క్రమంలో దేవేందర్ ఒంటిపై ఉన్న తువ్వాలు విద్యుత్ సరఫరా ప్రసారమవుతున్న మరో వైరుకు తగిలి షాక్‌తో మృతిచెందాడు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మదర్ థెరిస్సా వీవో సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం, జూన్ 16 : మండల కేంద్రంలోని మదర్ థెరిసా వీవో సంఘం మహాసభను ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకు న్నారు. కమిటీ అధ్యక్షురాలిగా తూడి ప్రభావతి, ఉపాధ్యక్షురాలిగా దేవినేని జ్యోతి, కార్యదర్శిగా జ్యోతుల వనజ, సహాయ కార్యదర్శిగా నీలం లావణ్య, కోశాధికారిగా బండారి స్వప్నలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి చెందాలంటే పొదుపును అలవలంబించాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సీసీ కరుణ, సీఏ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

నర్సంపేట టౌన్, జూన్ 16 : విద్యార్థులు విద్యా సంవత్సరం ఆరంభం నుండే పట్టుదలతో చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని నర్సంపేట టౌన్ సీఐ రమణ మూర్తి అన్నారు. పట్టణంలోని సంజీవని ఆశ్రమంలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ఆశ్రమ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ ఎ. మోహన్‌రావు, వినోద పాల్గొన్నారు.

చిన్నారిని హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలి



నర్సంపేటలోని సీపీఐ కాలనీవద్ద నినదిస్తున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు

నర్సంపేట, జూన్ 16 : పెద్దపల్లి జిల్లాలోని ఓ రైస్ మిల్లులో పనిచేసే దంపతుల ఆరేళ్ళ కుమార్తెపై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితునికి ఉరిశిక్ష విధించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత డిమాండ్ చేశారు. పట్టణంలోని మాదన్నపేట రోడ్‌లో గల సీపీఐ కాలనీ వద్ద ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికను హత్యచేసిన నిందితున్ని కఠినంగా శిక్షించి బాలిక కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు మమత, శైలజ, మంజుల, యశోద, అరుణ, పర్వీనా, దివ్య, అమూల్య, శారద తదితరులు పాల్గొన్నారు.

• నర్సంపేట టౌన్ : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కన్నెపల్లిలో రైస్‌మిల్లులో తల్లి వద్ద నిద్రిస్తున్న చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం, హత్య చేసిన నిందితుడు బలరాం ను ఉరితీయాలని విద్యార్థి సంఘాల నాయకులు దిడ్డి పార్థసారధి, బొట్ల నరేష్, గుర్రం అజయ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిపై జరిగిన సంఘటనపై సీఎం వెంటనే స్పందించి దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావ్య, అనిత, రాణి, జ్యోత్స్న, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర కార్ల దొంగల ముఠా అరెస్టు

(3వ పేజీ తరువాయి)

దుర్గం సందాన్, కొశెట్టి రాజేష్, మహమ్మద్ జాబీర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలుగు స్విఫ్ట్ డిజైర్ కార్లు, ఒక ఇన్నోవా వాహనాన్ని స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. స్వాధీనపర్చుకున్న వాహనాల విలువ రూ.70లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు చేధించడంలో ప్రతిభ కనబర్చిన మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.కుమార్, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్ల అలీ, శివ, విజయ్‌కాంత్, హరికాంత్, జి.రాజేందర్, సల్మాన్‌లను డీసీపీ అబ్దుల్ బారి అభినందించారు. సమావేశంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

మార్నేనిని కలిసిన కార్పొరేటర్



మార్నేనిని సత్కరిస్తున్న కార్పోరేటర్ అరుణ విక్టర్

సంగెం, జూన్ 16 : తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావును 43 డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్ ఆదివారం మర్యాదపూర్వకంగా హనుమకొండలో కలిసి సత్కరించారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన రవీందర్‌రావు తెలంగాణ ప్రజలకు తగిన న్యాయం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ బాస్కె శ్రీలేఖ పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్య పనులు



డ్రైనేజీ కాల్వలో పెరిగిన చెట్లు


గీసుగొండ, జూన్ 16 : కొనాయిమాకులలో డ్రైనేజీ పనులను పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 8 నెలలుగా డ్రైనేజీ పారిశుధ్య పనులు చేపట్టకపోవటంతో చెట్లు పెరిగాయని వాపోతున్నారు. వాటర్ టాంక్ సమీపంలో కొత్తగా నిర్మించిన ఇండ్లలోకి వెళ్లాలంటే కష్టంగా మారుతుందని వాపోతున్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా నుంచి వర్షపు నీరు వాటర్‌ట్యాంక్ సమీపంలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టక పోవటంతో చెట్లు పెరిగి మురుగు, వర్షపు నీరు పోలేని పరిస్థితి దాపురించిందని మండిపడుతున్నారు. దీనికి తోడు చెత్తచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లు చేరి జామ్‌కావటంతో దుర్గంధం వస్తోందని వాపోతున్నారు. జంక్షన్ వద్ద గతంలో వేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారటంతో విద్యుత్ అధికారులు దానిని తీసేసి పక్కకు జరిపిపెట్టారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు ఉన్న పెన్సింగ్ తీగెను మాత్రం తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతుందని గ్రామపంచాయతీ సిబ్బంది అంటున్నారు.

ఆర్థిక సాయం అందజేత



శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి

ఖానాపురం, జూన్ 16 : మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన మారబోయిన శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా ఆదివారం బీజేపీ జిల్లా నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, ఆయన మిత్ర బృందం(జనత ట్రస్ట్)తో కలిసి శ్రీనివాస్‌ను పరామర్శించి రూ.26వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, ప్రధాన కార్యదర్శి జల్లి మధు, రజినికాంత్‌రెడ్డి, అశోక్, దయాకర్, రమేష్, రాజేందర్, కళ్యాణి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ సఖి సెంటర్ వరంగల్‌లో పని చేయుటకు కేస్ వర్కర్-2, డిగ్రీలో SOC/BSW/PSY లో పాసైన మహిళ అభ్యర్థులు, సెక్యూరిటీ గార్డ్-1, 10th Pass అయిన పురుష అభ్యర్థి కావలెను. సం.ప్ర. : 7093222005, syongo@gmail.com
AJW-186139

WANTED
★ Urgent Requirement for corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali : 12th & Best Talking Skills, Vacancies - 30. Salary + Incentives. etc. Job Locationg : HNK. Cont : +91 9032744373
AJW-7505

కావలెను
★ మా ఇంట్లో ఇద్దరు పిల్లలని చూసుకుంటూ ఇంట్లో పనిచేసుకుంటూ మా ఇంట్లో ఉండే ఆయమ్మ కావలెను. ఉచిత భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్రదించు 9849493190
AJW-14248

WANTED
★ Wanted Teachers to Teach I to VII Class Maths and English Subjects. Salary : 10,000 to 15,000/-. Contact / Send your Resume. Shantiniketan High School, DS Temple lane, Pinnavari Street, Warangal, Cell : 7995850051
AJW-17112

అడ్మిషన్స్‌కి సంప్రదించండి
★ నర్సింగ్, పి.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియోగ్రఫీ, ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014
AJW-186123

ఉద్యోగ అవకాశాలు
★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875
AJK-185880

FLATS FOR SALE
★ హన్మకొండ గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK (1318 SFT), 3BHK (1688 SFT) ఫ్లాట్స్ అమ్మబడును. సం.ప్ర. : 9281131001
AJW-3902

వెన్నెల కన్‌స్ట్రక్షన్స్
★ ఫ్లాట్ ఫర్ సేల్ HNK. మా వద్ద మధ్యతరగతి వారికి తగిన బడ్జెట్‌లో ప్లాట్లు అమ్మబడును. ధర : 6000/- నుండి. వెన్నెల కన్‌స్ట్రక్షన్స్. సెల్ : 9849061170
AJW 186232

రియల్ ఎస్టేట్ ఏజెన్స్‌కి, కస్టమర్లకి శుభవార్త
★ మా యొక్క TR రియల్ ఎస్టేట్ & ప్రాపర్టీ పోరామ్ లేదా మా వెంచర్‌ని విజిట్ చేయండి - లక్కీ డ్రాలో 1,00,000/- నగదు బహుమతి గెలుచుకోండి. సంప్ర: 9666864866 - సిరి.
AJW-186130

TO-LET
★ హసన్‌పర్తి అంబేద్కర్ ఎదురుగా Commercial బిల్డింగ్ సెల్లార్ కలిగినది. 2 షట్టర్లు గలది 2nd Floor, 1100 Sft గల కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సెల్ : 9533179097
AJW-186234

TO-LET
★ 3 Shutters (720sft) South Facing, at hunter Road Main Road. adjusent to zoopark for Rent with furniture, suitable for electrical, Sanitary & Painting Shop. Cont : 9849652662
AJW-186136

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్
★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కానీ, బిల్డింగ్ లీకేజి సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్లతో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119
AJH-002469

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232